తాడిపత్రిలో అభిమాన తరంగం



నామినేషన్ అనంతరం వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. చిత్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



నామినేషన్‌కు హాజరైన నియోజకవర్గ ప్రజలు

- భారీ ర్యాలీగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ దాఖలు
- అన్ని మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

తాడిపత్రి: తాడిపత్రి నియోజక వర్గంలో అభివృద్ధిని సీఎం జగనన్న సహకారంతో పరుగులు పెట్టిస్తానని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ఆయన బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ మహోత్సవ ర్యాలీ రోడ్ షోలో పలు కూడళ్లలో ఎమ్మెల్యే మాట్లాడారు. తాడిపత్రి ప్రజలు గత నలభై ఏళ్ల జేసీ సోదరుల పాలనలో విసిగి వేసారిపోయారని, అందుకే 2019లో వైఎస్సార్‌సీపీ తరఫున తనకు పట్టం కట్టారన్నారు. తాడిపత్రిని మరింతగా అభివృద్ధి చేసి, దేశంలోనే ప్రథమ స్థానంలో చూడాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. మీ అందరి ఆదరాభిమానాలతో 2019లో ఎమ్మెల్యేగా మరోమారు ఆశీర్వదిస్తే తాడిపత్రి నియోజకవర్గాన్ని గతం కంటే మిన్నగా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానన్నారు.

జేసీ సోదరుల రౌడీ మామూళ్లకు చరమ గీతం

తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు 2019లో తనను ఆదరించి, ఎమ్మెల్యేగా గెలిపించిన తరువాత ప్రజల ప్రశాంత జీవనానికి కృషి చేయడంలో భాగంగా జేసీ సోదరులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగించిన రౌడీ మామూళ్లను చరమ గీతం పాడానని ఎమ్మెల్యే అన్నారు. పేదల ప్రజల జీవితాలను నాశనం చేసిన మట్కా మహమ్మారిని కూకటి వేళ్లతో పెకిలించేలా చర్యలు తీసుకున్నానన్నారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడి గడపకు చేర్చగలిగానన్నారు. టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ఆయన సోదరుడు జేసీ పవన్ రెడ్డి చేసిన రెండు దొంగ ఓట్లు వేసైనా సరే అస్మిత్‌ను గెలిపించాలని కోరడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇంత కాలం ఎన్నికల్లో కేవలం దొంగ ఓట్లతోనే గెలిచి, జేసీ సోదరులు అధికారాన్ని అనుభవించినట్లు స్పష్టమవుతోందని ఎద్దేవా చేశారు.

కదం తొక్కిన జగనన్న సైన్యం

నియోజకవర్గంలోని తాడిపత్రి పట్టణం, మండలం, పెద్దపప్పూరు, యాడికి, పెద్దవడుగూరు మండలాల నుండి వేలాది మంది జగనన్న సైన్యం తరలిరాగా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ మహోత్సవ ర్యాలీ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద నుంచి ప్రారంభమైంది. జగనన్న సైన్యం కదం తొక్కడంతో సీబీ రోడ్డుతో పాటు రోడ్డుకు ఇరువైపులా జనసంద్రంతో నిండిపోయింది. అక్కడ నుంచి టపాసుల పేలుళ్లతో, తప్పెట్ల మోతలతో నామినేషన్ మహోత్సవ ర్యాలీ వైఎస్సార్ సర్కిల్, బండా మసీదు, అశోక్ పిల్లర్ సర్కిల్, ఓల్డ్ మున్సిపల్ ఆఫీసు సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి ఎమ్మెల్యే ప్రచార రథంలో చేరుకున్నారు. మార్గ మధ్యంలో సిద్ధిబాషా దర్గాలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రమేష్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకుడు హీరాపురం ఫయాజ్‌బాషా, ముస్లిం మత పెద్దలు, మైనార్టీలు, యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, సాయి ప్రతాప్‌రెడ్డితో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రచార రథంపై వస్తున్న ఎమ్మెల్యేకు దారి పొడవునా ప్రజలు నీరాజనం పలికారు. అశోక్ పిల్లర్ సర్కిల్‌లో ప్రచార వాహనంపై ఉన్న ఎమ్మెల్యేకు క్రేన్ సాయంతో వేసిన గజమాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జయహో జగన్.. జై కేతిరెడ్డి పెద్దారెడ్డి అంటూ నినాదాలతో జగనన్న, కేతిరెడ్డి సైన్యం, పార్టీ శ్రేణులు వెంట నడువగా, రహదారికి ఇరువైపులా చేరి ఉన్న భారీ జనసందోహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకోగానే ప్రచార రథంపై నుంచి కిందకు దిగి ఎమ్మెల్యే పెద్దారెడ్డి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఫయాజ్‌బాషాతో కలసి తహసీల్దార్ కార్యాలయంలో తన మూడో సెట్ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డికి అందజేశారు. అనంతరం బయటకు వచ్చిన ఆయన సీబీ రోడ్డులో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు అభివాదం చేశారు.

నామినేషన్‌ను తిలకించేందుకు వదలండి సార్...

అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని తిలకించేందుకు నియోజకవర్గంలోని తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల నుంచి దాదాపు 15 వేల మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివచ్చారు. నామినేషన్ వేసిన అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి బయటకు వచ్చి అభివాదం చేయడంతో, జై కేతిరెడ్డి పెద్దారెడ్డి అంటూ హర్షధ్వానాలు చేశారు.

లాయర్ల సన్మానం...

నామినేషన్ వేసి బయటకు వచ్చిన అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి మద్దతుగా తాడిపత్రి కోర్టులోని పలువురు న్యాయవాదులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.



ఎమ్మెల్యే పెద్దారెడ్డిని సన్మానిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, బీసీ నేత రమేష్‌గౌడ్, అగ్రిబోర్డు చైర్మన్ వెన్నపూస రామచంద్రారెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న తాడిపత్రి న్యాయవాదులు



నామినేషన్ వేసేందుకు ప్రచార రథంపై వస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ఫ్యాన్ గుర్తును చూపుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



అశ్వంపై ర్యాలీలో అభిమానాన్ని చాటుకుంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త

అట్టహాసంగా వీరాంజనేయులు నామినేషన్



అభ్యర్థి వీరాంజనేయులుతో కలసి ర్యాలీగా వస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి



శివపురం నుంచి శింగనమల వరకూ అభ్యర్థి వీరాంజనేయులుతో కలసి ర్యాలీగా వెళ్తున్న నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు

- టిప్పరు డ్రైవ్ చేసుకుంటూ వచ్చి నామినేషన్ దాఖలు
- హాజరైన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,
- నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

శింగనమల: టిప్పర్ డ్రైవర్లు కలిసి, టిప్పర్‌ను పూలతో ముస్తాబు చేసి, మా తరపున చట్ట సభలలోకి వెళ్లాలని, టిప్పరు తోలుకుంటూ వస్తూ, వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఉత్తేజ పరుస్తూ ర్యాలీగా తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు వేలాది మంది తరలివచ్చి మద్దతు తెలిపారు. శింగనమలలో టిప్పర్ డ్రైవరు విజయాఢంకా మోగించి, జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామని నినదించారు. బుధవారం శింగనమలలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని యల్లనూరు, పుట్లూరు, నార్పల, బుక్కరాయసముద్రం, శింగనమల, గార్లదిన్నె మండలాల నుంచి వేలాది మంది వైఎస్సార్ శ్రేణులు తరలివచ్చారు. శింగనమలకు నాలుగు కిలోమీటరు దూరంలోని శివపురం పెద్దమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. శింగనమల మరవకొమ్మలోకి రావడంతో టిప్పరు డ్రైవర్లు అలంకరించిన టిప్పరును తీసుకొచ్చి, టిప్పరును వీరాంజనేయులుతో డ్రైవింగ్ చేయిస్తూ, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి శింగనమలలోని ఆంజనేయస్వామి ఆలయం వరకూ నిర్వహించారు. ర్యాలీలోకి ఆలయం వద్ద ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వీరాంజినేయులు ప్రచార రథంపై పాతమరువ వద్ద వరకూ వచ్చారు. అక్కడ గజమాలతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయంలోకి వీరాంజనేయులు , ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, నార్పల, గార్లదిన్నె ఎంపీపీలు నాగేశ్వరావు, వెంకటనారాయణ, బుక్కరాయసముద్రం నాయకుడు బోయ ముసలన్న వెళ్లారు. ఎమ్మెల్యే దగ్గరుండి వీరాంజనేయులతో నామినేషన్ పత్రాలను ఆర్వో వెన్నెల శ్రీనుకు అందజేశారు. ర్యాలీలో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీపీ యోగేశ్వరి పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ..

నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల నుంచి యువకులు బైక్ ర్యాలీగా తరలివచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సింగిల్ విండో ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాన్యుడిని గెలిపిద్దాం: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఒక సామాన్యుడికి టిక్కెట్ ఇవ్వడం సంతోషకరమని, నా తమ్ముడు వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కోరారు. 2019లో నామినేషన్ వేసే సమయంలో శింగనమల చెరువు నీరు లేక ఎండిపోయిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చెరువు లోకలైజేషన్ చేయించామన్నారు. నియోజకవర్గంలో గత టీడీపీ పాలనలో చేయలేని అభివృద్ధి పనులు చేయించామన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, పేదవారి గుండెల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటా: ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ , ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం కల్పించాలని ఆయన కోరారు.



ఎమ్మెల్యే అభ్యర్థి వీరాతో ఎమ్మెల్యే పద్మావతి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, బీసీ రమేష్‌గౌడ్



ఆకట్టుకున్న ఫ్లెక్సీ



అభిమానుల సంబరాలు

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే వైవీఆర్ నామినేషన్



గుంతకల్లుటౌన్: గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వై.వెంకటరామరెడ్డి గురువారం నామినేషన్ వేయనున్నారు. ఉదయం 10 గంటలకు హజరత్ మస్తానయ్య స్వామి దర్గాలో ప్రార్థనల అనంతరం బీరప్పగుడి సర్కిల్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ జరిగే నామినేషన్ మహోత్సవ ర్యాలీకి నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వదించాలని ఆయన బుధవారం ఓ ప్రకటనలో కోరారు.

నామినేషన్‌కు తరలిరండి

గుత్తి/పామిడి: గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.వెంకటరామిరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారని పార్టీ శ్రేణులు తరలిరావాలని గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి కోరారు. అలాగే పామిడి నుంచి భారీగా తరలిరావాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, సచివాలయాల కన్వీనర్లు ఆసిఫ్, కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి కోరారు. నియోకవర్గంలోని బీసీలంతా కదలిరావాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ కోరారు.

ద్వి చక్ర వాహనం దగ్ధం

గార్లదిన్నె: మండల పరిధిలోని లోలూరు క్రాస్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం అగ్ని మంటల్లో ద్విచక్రవాహనం కాలిపోయింంది. బాధితుడి వివరాల మేరకు.. ముకుందాపురానికి చెందిన రాముడు ద్విచక్రవాహనంలో అనంతపురంలోని ఓ పెళ్లికి వెళ్లాడు. తిరిగి అదే గ్రామానికి చెందిన ఆదిరెడ్డితో కలసి ఆయన ద్విచక్రవాహనంలో బయలుదేరాడు. లోలూరు క్రాస్ సమీపంలోకి రాగానే ద్విచక్రవాహనంలోనుంచి టప్‌మని శబ్దం వచ్చింది. అయినా అలాగే ముందుకు వెళ్లడంతో ద్విచక్రవాహనం వెనుక మంటలు వ్యాపించాయి. ద్విచక్రవాహనం రోడ్డు పక్కకు ఆపి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే మంటల్లో ద్వి చక్ర వాహనం కాలిబూడిదైంది.

రైతు బిడ్డకు నియంతకు యుద్ధం: కేతిరెడ్డి



ఎమ్మెల్యే పెద్దారెడ్డిని కలిసి మద్దతిస్తున్న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మయ్య

తాడిపత్రిరూరల్: తాడిపత్రి నియోజక వర్గంలో రైతు బిడ్డకు నియంతకు జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో చివరికి రైతుబిడ్డ విజయం సాధిస్తారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో 2019 వరకూ జేసీ ప్రభాకర్‌రెడ్డి నియంత పాలన శకం అంతమై నా రాకతో అభివృద్ధి ప్రశాంతత అనే నినాదంతో నూతన శకం ప్రారంభమైందన్నారు. జేసీ ఫ్యాక్షన్, అరాచక పాలనకు ప్రజలే చమర గీతం పాడి అభివృద్ధి, ప్రశాంతతకు మారు పేరుగా నిలిచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనకు తాడిపత్రిలో అంకురార్పణ చేశారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనరంజక పాలన చేశానన్నారు. జేసీ కుటుంబానికి ఆ ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మునిసిపల్ చైర్మన్‌గా జేసీ ప్రభాకర్‌రెడ్డి అభివృద్ధికి సహకరించపోయినా.. ప్రభుత్వంతో మాట్లాడి దాదాపు రూ.50 కోట్ల నిధులను తీసుకువచ్చినా కౌన్సిల్‌లో పెట్టలేదన్నారు. ఇంటింటికి మంచినీటి కొళాయిని ఇచ్చే పథకాన్ని కూడా అడ్డుకున్నాడన్నారు. ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిస్థితులను, ప్రజల అవసరాలను బట్టి అభివృద్ధి చేశామన్నారు. నియంతను ఓడించి రైతు బిడ్డ అయిన తనను ఆదరించి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మద్దతు

ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి సంపూర్ణమద్దతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మయ్య తెలిపారు. ఆయన వెంట జిల్లా నాయకులు భీమలింగయ్య, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభాకర్‌బాబు తదితరులు వున్నారు.

గుంతకల్లులో 11 నామినేషన్లు దాఖలు



నామినేషన్ పత్రాలను ఆర్వో అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వైవీఆర్



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న వైవీఆర్ సతీమణి శారదమ్మ

గుంతకల్లు: గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఏడో రోజు బుధవారం 11 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ తరఫున వై.వెంకటరామిరెడ్డి మరో సెట్‌ను దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఎస్.గాదిలింగేశ్వరబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, కౌన్సిలర్ రంగన్న, లాయర్ అశ్వర్థనారాయణరెడ్డితో కలసి వైవీఆర్ నామినేషన్‌ను ఆర్వోకు అందజేశారు. అలాగే వైవీఆర్ సతీమణి వై.శారదమ్మ కూడామరో సెట్‌ను దాఖలు చేశారు. ఈమె వెంట వైస్ చైర్‌పర్సన్ మైమూన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రవిరెడ్డి తదితరులున్నారు. ఇక కాంగ్రెస్ తరఫున దౌల్తాపురం ప్రభాకర్, టీడీపీ తరఫున గుమ్మనూరు జయరాం, సమాజ్ వాదీ పార్టీ తరఫున జంగం క్రిష్ణ, జై భీమ్‌తరఫున పి.రహిమ, భారత చైతన్య యువజన పార్టీ తరఫున శశిభూషన్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా పెరమసాని రామాంజనేయులు, తోక భారతి, బోయగడ్డ అరుణ, షేక్ మహబుబ్‌బాషా నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం నామినేషన్ ఘట్టంకు చివరి రోజు. 26వ తేదీ నామినేషన్ల పరిశీలన, 29వ ఉపసంహరణ కార్యక్రమం ఉంటుందని ఆర్వో తెలిపారు.

శింగనమలలో నాలుగు..

శింగనమల: శింగనమల నియోజకవర్గానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎం.వీరాంజినేయులు, స్వతంత్ర అభ్యర్థులుగా కె.ఓబిలేసు, డి.రవిరాజ్, కాంగ్రెస్ తరుపున సాకే శైలజానాథ్ బుధవారం నామినేషన్ దాఖాలు చేశారు.

తాడిపత్రిలో తొమ్మిది..

తాడిపత్రి: తాడిపత్రి అసెంబ్లీ స్థానానికి బుధవారం మొత్తం 9 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌ఓ రాంభూపాల్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేతిరెడ్డి పెద్దారెడ్డి తనమూడో సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థులుగా టి శివయ్య, రామినేని రామమోహన్, ఆర్. చంద్ర ఓబుళ రెడ్డి, సి. రాంబయపరెడ్డి, సి. సుబ్బన్న గారి సురేష్ బాబులు నామినేషన్లు దాఖలు చేశారు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా నీలకంఠ ఆచారి, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా జి. నాగసుబ్బరాయుడు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ తెలిపారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి

తాడిపత్రి/రూరల్: వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 19వ వార్డులో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు.

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని 24,25 వ వార్డుల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించంఆరు. వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్ రెడ్డి, హోటల్ వెంకి, కౌన్సిలర్లు అరవింద్ బాబు, వరదరాజులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆటో ఖాజా, మస్తాన్, గాలీబ్, డాడీ, పవన్, హరి, హరినాథ్‌రెడ్డి, అంగడి వలి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



గోపురాజుపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

పుట్లూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. బుధవారం ఆయన 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పి.చింతలపల్లి, బాలాపురం, గోపురాజుపల్లి, సి.వెంగన్నపల్లి, నారాయణపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లోని ప్రజలు పూలమాలలు వేస్తూ స్వాగతం పలికారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను వివరించారు. టీడీపీ నాయకుల అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో శింగనమల మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సునీతమ్మ, ఎంపీపీ బి.రాఘవరెడ్డి, సర్పంచ్‌లు రామక్రిష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, మండల కన్వనీర్ నాగేశ్వరరావు, నాయకులు నాగేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, మల్లికార్జున, బయన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 60 మంది చేరిక



ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన 25వ వార్డు ప్రజలు



నైరుతిరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరిన టీడీపీ మాజీ కౌన్సిలర్ ఇస్మాయిల్ దంపతులు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 25వ వార్డుకు చెందిన కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్‌మాబూ, పార్టీ నాయకుడు వాల్మీకి భరత్ ఆధ్వర్యంలో 50 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. బుధవారం ఎమ్మెల్యే వైవీఆర్ వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, 25వ వార్డు నాయకులు రామాంజనేయులు, ధనుంజయ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ మాజీ కౌన్సిలర్

పట్టణంలోని 24వ వార్డు మాజీ టీడీపీ కౌన్సిలర్, టీడీపీ మైనార్టీ విభాగం అసెంబ్లీ కార్యదర్శి షేక్ఇస్మాయిల్, ఆయన సతీమణి, మాజీ మున్సిపల్ కోఆప్షన్‌సభ్యురాలు మహబూన్నీసా వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గురువారం ఎమ్మెల్యే వైవీఆర్ కుమార్తె, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి వారిద్దరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం.తిమ్మారెడ్డి, ఎం.శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

పామిడి: వంకరాజుకాలువ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దూదేకుల బాబు, దూదేకుల వన్నూరువలి, బోయ సుబ్రమణ్యం బుధవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గౌరప్ప, సర్పంచ్ నారాయణస్వామి, సూరి, ధనుంజయరెడ్డి, దూదేకుల బషీర్, తలారి సుబ్బరాయుడు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ నాయకులు

నేడు వీరాంజనేయులు పర్యటన

బుక్కరాయసముద్రం: మండలంలోని రేగడి కొత్తూరు, పొడరాళ్ల, వడియంపేట, బాట్లో కొత్తపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 7.30 గంటలకు మండలంలోని రేగడి కొత్తూరు గ్రామం నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు. అనంతరం పొడరాళ్ల, వడియంపేట, బాట్లో కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

సంక్షిప్త సమాచారం

'గుమ్మనూరు ఓటమి ఖాయం'

గుంతకల్లు: మాజీ మంత్రి, ప్రసుత్త గుంతకల్లు టీడీపీ అభ్యర్థి ఓటమి ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి దౌల్తాపురం ప్రభాకర్ అన్నారు. బుధవారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గుమ్మనూరు జయరాం అక్రమంగా సంపాదించి డబ్బును ఇక్కడ ఖర్చు పెడుతున్నాడన్నారు. అక్రమంగా సంపాదించారు కాబట్టే దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేసి ర్యాలీ నిర్వహించాడన్నారు. ఎట్టి పరిస్థితిల్లో గుంతకల్లు ప్రజలు ఆయన్ను నమ్మరని, తిరిగి జయరాంను ఆలూరు పంపడం ఖాయమని జోస్యం చెప్పారు. సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీ.గోవిందు, సీపీఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి డీజిల్‌షెడ్‌కు అవార్డు

గుత్తి: ఇండియన్ రైల్వేస్‌లో డీజిల్ లోకో షెడ్‌లలో త్రీ ఫేస్ జీ-9 లోకో ఎలక్ట్రికల్ ఇంజన్‌ల నిర్వహణలో గుత్తి డీజిల్‌షెడ్ సెకండ్ బెస్ట్‌గా ఎంపికైంది. సికింద్రాబాద్‌లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా అవార్డును గుత్తి సీనియర్ డీఎంఈ రమేష్ అందుకున్నారు.